SAGAR BOREWELLS
Ph: 7981075683, 9652246869
Pro. M.Rameshbabu
Mangalagiri


# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

Call Us
• Enquiries: 9100666208
• Registered Off. Vijayawada: 0866-2452129

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):27 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 07-ఆదివారం13, జూన్ 2021


## జగనన్న సమ్మర్ ఫెలోషిప్ 2021

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో స్కిల్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేయడం ద్వారా యువత స్వీయ సమృద్ధి, ఆర్థిక స్వావలంభన సాధించేలా ప్రణాళికలు రూపొందించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా.. జగనన్న సమ్మర్ ఫెలోషిప్ 2021 పేరుతోఎపిఎస్ఎస్‌డిసి ముందుకు వచ్చిందని ఆ సంస్థ చైర్మన్ చల్లా మధుసూద‌న్‌రెడ్డి అన్నారు. జగనన్న సమ్మర్ ఫెలోషిప్ కు ఎంపికైన 15మందితో బుధవారంఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, సంస్థ ఎండి ఎన్. బంగారరాజు వర్చువల్ ఇండక్షన్ సెషన్ నిర్వహించారు.



ఎంపికైన వారందరూ.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి రీసెర్చ్ చేసి మంచి పాలసీలు రూపొందించడానికి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఐఎస్ బీ ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డివి రామకోటి రెడ్డి, సీజీఎం టెక్నికల్ డాక్టర్ రాకేష్, డాక్టర్ రవి గుజ్జుల, ఐఎస్.బి బృందం పాల్గొన్నారు.

### ఎంపిక జరిగిన విధానం:

ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఫెలోషిప్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఐఐటి, ఎన్ఐటి, బిట్స్, ఐఐఎమ్స్, ఐఐఎస్, ఐఎస్బీ సహా పలు అంతర్జాతీయ యూనివర్సిటీలకు చెందిన 15 మందిని ఎంపిక చేశామన్నారు. వీరంతా నవరత్నాలు, ఎపిఎస్ఎస్‌డిసి సెల్ఫ్ రెవెన్యూ జనరేషన్, అగ్రికల్చర్ సప్లై చైన్ అండ్ వ్యాల్యూ అడిషన్, సర్వీస్ సెక్టార్ అండ్ ఎల్డర్లీ కేర్, ఆత్మనిర్భర్ భారత్ %డ%పిఎల్ఐ స్కీమ్ లపై మూడు నెలలపాటు అధ్యయనం చేసి అవసరమైన పాలసీలు రూపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ ఫెలోషిప్ ప్రోగ్రామ్ లో ఐ.ఎస్.బి కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. ఫెలోషిప్ కు ఎంపికైన వారు వ్యూహాత్మక విధానాలతో పాలసీలు తయారు చేసి మంచి అనుభవాన్ని పొందాలని కోరుకుంటున్నానని చల్లా మధుసూదన్ రెడ్డి తెలిపారు.

అనంతరం ఎపిఎస్ఎస్‌డిసి ఎండి ఎన్. బంగారరాజు మాట్లాడుతూ.. జగనన్న సమ్మర్ ఫెలోషిప్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు చేసిన వారిని స్క్రీనింగ్ చేయడంలో ఐ.ఎస్.బి ప్రతినిధుల సహకారం ఎంతో ఉందన్నారు. ఎంపికైనవారు ఆగస్టు చివరినాటికి రీసెర్చ్ ఫైనల్ రిపోర్టును సంబంధిత గైడ్స్ కు సమర్పించాల్సి ఉంటుందన్నారు. వీరికి అంతర్గతంగా ఎపిఎస్ఎస్‌డిసి నుంచి ఎంపిక చేసిన సిబ్బంది సహకరిస్తారని.. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి కూడా ఐదుగురు ఎక్స్టర్నల్ గైడ్స్ గా వ్యహరిస్తారన్నారు. ఫెలోషిప్ కు ఎంపికైన 15 మందికి మూడు నెలల కాలంలో రీసెర్చ్ చేసేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంస్థ సిబ్బందికి బంగారరాజు సూచించారు.

అనంతరం ఎపిఎస్ఎస్‌డిసి ఫెలోషిప్ కింద

మొత్తం 15 ఫెలోషిప్స్ కోసం ఐఐటి, ఎన్ఐటి, బిట్స్, ఐఐఎమ్స్, ఐఐఎస్, ఐఎస్బీ సహా పలు అంతర్జాతీయ యూనివర్సిటీల నుంచి మేనేజ్మెంట్ చదువుతున్న వారితోపాటు చదువు పూర్తిచేసిన వారినుంచి 2,680 దరఖాస్తులు వచ్చాయి. ముందుగా ఎపిఎస్ఎస్‌డిసి ఏర్పాటు చేసిన ఎక్స్ పర్ట్ కమిటీ.. వచ్చిన అప్లికేషన్లను వివిధ కేటగిరీలుగా విభజించి పరిశీలించింది. ఈ ప్రక్రియలో భాగంగా మొదట వివిధ అంతర్జాతీయ యూనివర్సిటీల నుంచి వచ్చిన అప్లికేషన్లను, ఆతర్వాత ఐఐఎంలలో పీహెచ్డీ, ఎంబిఎ చేసిన వారు, ఐఐటి పట్టభద్రులు, డిగ్రీ చదువుతున్నవారు, ఎన్ఐటిలో గ్రాడ్యుయేట్లు, డిగ్రీ చదివేవారు, బిట్స్ లో గ్రాడ్యుయేట్లు, చదువుతున్న వారిగా అప్లికేషన్లను విభజించి స్క్రుటినీ చేశారు. ఈ స్క్రుటినీలో క్యాట్, జీఆర్ఈ, జిమాట్, జేఈఈ, గేట్ లో ఎక్కువ మార్కులు సాధించిన వారీగా పరిశీలించి మొత్తం 60 మందిని ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు.

ఈ 60మందిని ఎపిఎస్ఎస్‌డిసి ఏర్పాటు చేసిన ఎక్స్ పర్ట్ కమిటీ.. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నిపుణుల సహకారంతో వర్చువల్ విధానం ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి 15మందిని ఎంపిక చేసింది. ఎంపికైన వారు నవరత్నాలు, ఎపిఎస్ఎస్‌డిసి సెల్ఫ్ రెవెన్యూ జనరేషన్, అగ్రికల్చర్ సప్లై చైన్ అండ్ వ్యాల్యూ అడిషన్, సర్వీస్ సెక్టార్ అండ్ ఎల్డర్లీ కేర్, ఆత్మనిర్భర్ భారత్ %డ%పిఎల్ఐ స్కీమ్ లపై రీసెర్చ్ చేసి వీటిపై సామాజిక ప్రభావం, ఉద్యోగాల కల్పన, చిన్న వ్యాపార సంస్థల అభివృద్ధి లాంటి విషయాలపై లోతైన విశ్లేషణ చేయాల్సి ఉంటుంది. వీరికి అంతర్గతంగా సహకారంత అందించేందుకు ఎపిఎస్ఎస్‌డిసి నుంచి ఎంపిక చేసిన సిబ్బందితోపాటు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి కూడా ఐదుగురు ఎక్స్ట్రనల్ గైడ్స్ గా వ్యహరిస్తూ ఉంటారు. వీరంతా ఆగస్టు చివరినాటికి రీసెర్చ్ ఫైనల్ రిపోర్టును సంబంధిత

# రాబోయే నెల రోజుల్లో 45 ఏళ్లు పైబడిన వారందరికీ వ్యాక్సిన్ పూర్తి





- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్
- ఇప్పటికే 50 శాతానికి పైగా కనీసం ఒక వ్యాక్సిన్ వేశాం
- సీనియర్ రెసిడెండ్ డాక్టర్లకు పెంచిన స్టయిఫండ్ గతేడాది సెప్టెంబర్ నుంచి వర్తింపు

**రాజధాని వార్తలు, అమరావతి:** 45 ఏళ్లు పైబడిన వారికి ఇప్పటికే 50 శాతానికి పైగా కనీసం ఒక వ్యాక్సిన్ వేశామని, రాబోయే నెల రోజుల్లో మిగిలిన వారందరికీ పూర్తి స్థాయిలో టీకాలు వేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు పెంచిన స్టయిఫండ్ ను గతేడాది సెప్టెంబర్ నుంచి వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన 24 గంటల్లో 88,441 శాంపిళ్లు పరీక్షించగా, 10,373 కరోనా కేసులు నమోదయ్యాయని, 80 మంది మృతి చెందారని తెలిపారు. శుక్రవారం 85,311 శాంపిళ్లు పరీక్షించగా,, 10,413 కరోనా కేసులు నమోదయ్యాయని, 83 మంది మృతి చెందారని వెల్లడించారు. గత రెండ్రోజుల నుంచి రాష్ట్రంలో కరోనా కేసులు 10 వేలకు అటు ఇటుగా నమోదవుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం మధ్యాహ్నానికి 1,774 ఐసీయూ బెడ్లు, 8,164 ఆక్సిజన్ బెడ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. శుక్రవారం చూస్తే 1,664 ఐసీయూ బెడ్లు, 8,186 ఆక్సిజన్ బెడ్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కొవిడ్ కేర్ సెంటర్లలోనూ రోజు రోజుకూ కరోనా బాధితుల సంఖ్య తగ్గుతూ వస్తోందన్నారు. శనివారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొవిడ్ కేర్ సెంటర్లలో 12,247 మంది చికిత్స పొందుతున్నారన్నారు. 3,247 మంది డిశ్చార్జి కాగా, 1,248 మంది వివిధ ఆసుపత్రుల్లో అడ్మిషన్ పొందారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం రోజువారీగా 590 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ కేటాయించగా, కరోనా కేసులు తగ్గుముఖం పడుతుండడంతో గడిచిన 24 గంటల్లో 406 మెట్రిక్ టన్నులు ఆక్సిజన్, శుక్రవారం 356 మెట్రిక్ టన్నులను డ్రా చేశామన్నారు. రాష్ట్రంలో 1,460 బ్లాక్ ఫంగస్ కేసులను గుర్తించామన్నారు. 104 కాల్ సెంటర్ కు వస్తున్న ఫోన్ కాల్స్ సంఖ్య కూడా రోజు రోజుకూ తగ్గుతోందన్నారు. గడిచిన 24 గంటల్లో 3,061 ఫోన్ కాల్స్ రాగా, శుక్రవారం 3,351 కాల్స్ వచ్చాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హోం ఐసోలేషన్ లో ఉన్న 24,706 మంది కరోనా బాధితులతో టెలీ కాల్ మెడిసిన్ సెంటర్ ద్వారా వైద్యులు ఫోన్ చేసి మాట్లాడారన్నారు. రాష్ట్రంలో కరోనా కేసులతో పాటు మరణాల రేటు కూడా తగ్గుముఖం పడుతోందన్నారు.

నెల రోజుల్లో 45 ఏళ్లు పైబడిన వారికి వ్యాక్సినేషన్ పూర్తి

రాబోయే నెల రోజుల్లో 45 ఏళ్లు పైబడిన వారందరికీ వ్యాక్సినేషన్ పూర్తి చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 1,06,47,444 డోసులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. వాటిలో 25,65,162 మందికి రెండు డోసులు, 55,13,120 మందికి ఒక డోసు వేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద శుక్రవారం సాయంత్రానికి 3,22,220 డోసుల స్టాక్ ఉందని, వాటిని శనివారం పంపిణీ చేసేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ కేర్ వర్కర్లు, ఫ్రంట్ లైన్ వర్కర్లకు,

మిగతా 2లో

For Ads. Call
9440662699

## షర్మిల ట్వీట్ల వర్షం

**రాజధాని వార్తలు, డెస్క్:** తెలంగాణలో పార్టీ పెడుతున్నట్లు ప్రకటించిన మరుసటి రోజు నుంచే సీఎం కేసీఆర్‌పై వైఎస్ షర్మిల ట్వీట్ల వర్షం కురిపిస్తున్నారు. రోజుకో ట్వీట్ చేస్తూ కేసీఆర్‌పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తాజాగా కేసీఆర్‌పై మరో దుమారం రేపే ట్వీట్ చేశారు.

### మీకు చేతకాకనా?



తలాపున సముద్రమున్నా చాప దూపకేడ్చినట్టు. వ్యాక్సిన్ల తయారీ సంస్థలు గీడనే ఉన్నా మీకు మాత్రం దొరకటం లేదా? ప్రభుత్వాస్పత్రుల్లో ఫస్ట్ డోస్ బందుపెట్టి నెలరోజులైంది. ప్రైవేట్‌కు మాత్రం దొరుకుతున్నయ్. ఇప్పటికైనా మీ రీతి మార్చుకొని, ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించండి. ప్రభుత్వానికి దొరకని కరోనా వ్యాక్సిన్లు ప్రైవేట్‌కు ఎలా దొరుకుతున్నయి కేసీఆర్ సారూ...? మీకు చేతకాకనా? ప్రజల ప్రాణాలంటే పట్టింపు లేకనా? కమీషన్లకు ఆశపడా? లేక వ్యాక్సిన్ల భారం తగ్గించుకునేందుకా? ఇంకెన్నేళ్లు దొరా మూతకండ్ల పరిపాలన..? అని కేసీఆర్‌పై షర్మిల ఘాటు ట్వీట్ చేశారు. కాగా.. కేసీఆర్ గురించి ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడినా, బహిరంగ సభలో విమర్శలు గుప్పించినా.. ట్విట్టర్ వేదికగా ఈ రేంజ్‌లో విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నా ఇంతవరకూ గులాబీ బాస్ నుంచి ఒక్కసారి కూడా రియాక్షన్ రాలేదు.

రాజకీయాల్లో మొదటి ప్రిన్సిపల్ భాహ్య వేషాధారణ శుభ్రంగా, గౌరవ ప్రదంగా ఉండాలంటారు!. మనసులో మలినం ఉన్నా సరే నోట్లో జిలేబీ డైలాగులు ప్రజలకు చెప్పాలంటారు.. 😆

మీకు అర్థమవుతోందా?

– సిరాజ్ దావల్జి, ముస్లిం లీగ్ పార్టీ




- పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత -ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ ప్రొ. వీఎస్ రావు - 4 లో
- విఐటి-ఎపి అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు - 4 లో
- బంగారం రుణాలపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎంతెంత? - 3 లో


Reachout to 1 Lakh readers
via Rajadhani Vartalu
Call us: 9440662699
RAJADHANIVARTALU.COM



State Control Room Number: 0866 2410978

Covid -Health Advisory

Helpline: 104



# రాజధాని వార్తలు

కలం

## ఇంకా వరకట్నం జబ్బు ఉంది...

వరకట్నం అంటే పెళ్ళి కూతురు తల్లి తండ్రులు పెళ్ళి కొడుకు తల్లి తండ్రులకి భూమి, నగలు, డబ్బులు ఇచ్చే సంప్రదాయం. ప్రాచీన కాలంలో మాతృస్వామిక తెగల్లో కన్యాశుల్కం అనే సంప్రదాయం ఉండేది. అందులో పెళ్ళి కూతురు తల్లిలకే పెళ్ళి కొడుకు డబ్బులు ఇవ్వాల్సి వచ్చేది. వేదకాలం వచ్చేసరికి మాతృస్వామిక వ్యవస్థ అంతరించి, పితృస్వామిక వ్యవస్థ ఏర్పడింది. పూర్వం సృష్టిధర్మం ప్రకారం పురుషులు అహర్నిశలు కష్టబడి డబ్బు సమకూర్చేవారు, స్త్రీలు తమ ఇంటిపట్టున ఉండి సంసారాల్ని చక్కబెట్టుకునేవారు. పురుషుడు తన భార్యా పిల్లలను పోషించడానికి ఆర్థిక పరిస్థితి సరిపోయేది కాదు. కనుకు ఆడపిల్లను ఇచ్చేవారు అల్లుడికి ఎంతోకంత ధనం ఇచ్చేవారు. ఇలా వరకట్న ఆచారం పుట్టింది. వర కట్నం పురుషుడు సంపాదించే డబ్బుకి కలిస్తే మరింత బలంగా ఉండేది. ఏ కారణం చేతనైనా భర్త చనిపోతే భార్యకు వరకట్నడబ్బైనా రక్షణగా ఉంటుందని కూడా భావన ఉండేది. వరకట్నం దుర్వియోగమయ్యేది కాదు.

యుగాలు గడిచే కొద్దీ పురుషుడు స్త్రీ ధనం మీద ఆధారపడ సాగాడు. ఆ ప్రయత్నంలో అధనపు కట్నం కోసం భర్త తన అత్తమామలను వేధించడం, భార్యను హింసించడం, భార్యలు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోంది. స్త్రీ సాధికారత అభివృద్ధి పథంలో పయనిస్తున్నా వరకట్న దూరచారం ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే - "జీవన ప్రమాణాలు పెరిగాయి. పురుషుడుకి ఉన్న విద్య ఉద్యోగ అవకాశాలు స్త్రీకి కూడా ఉంటున్నాయి. కాబట్టి కొత్త కాపురం పెట్టడానికి కేవలం భర్త డబ్బేకాకుండా, భార్య కూడా ఎంతోకంత డబ్బు తెచ్చుకోవడం సబబే! ఆస్తి పాస్తులు ఇచ్చేది అబ్బాయి తల్లిదండ్రులే కదా! కాకపోతే భార్యను కట్నం డబ్బు తెచ్చుకోమని వేధించకూడదు! ఇస్తే కాదనకూడదు. కట్నం తీసుకోకపోతే అబ్బాయిలో ఏదో శారీరక లోపముంది అని అనుకుంటారు" అని వాదించేవారు లేకపోలేదు.

1983 లో వరకట్నాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ వరకట్న హత్యలు జరుగుతున్నాయి. అత్తింటి వేధింపులు ఉన్న వరకట్న బాధితురాలు తన మెట్టినింటి వారుండే ప్రాంతంతో పాటూ, పుట్టింటి వారుండే ప్రాంతంలోనూ "ఐ.పి.సి 498 ఎ" కేసులను నమోదు చేయవచ్చని సుప్రీం కోర్టుతీర్పునిచ్చింది. సెక్షన్ 'ఐ.పి.సి 498 ఎ' ప్రకారం ఏ సాక్ష్యాలు విచారించకుండా భర్త, అత్త మామలను, ఆడపడుచులను 3 సంవత్సరాలు జైల్లో వేయడం జరుగుతుంది. అయితే స్త్రీ సాధికారత వలన సెక్షన్ 'ఐ.పి.సి 498 ఎ' భారీ ఎత్తున దుర్వినియోగం అవుతోంది, విడాకుల కేసులు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. దీని ప్రకారం అమ్మాయి - గృహ హింస, వరకట్నవేధిపులను సాక్ష్యాలతో నిరూపించగలితేనే భర్తకు, అత్త మామలకు, ఆడపడుచులకు శిక్ష పడుతుంది.ఐతే దీన్ని అనువుగా చేసుకోని చాలామంది భర్తలు వారి భార్యలను మానసికంగా చిత్రహింసల కు గురి చేస్తూ పరోక్షంగా వారి పుట్టింటి నుంచి దనాన్ని, రాబట్టుకోవటం చేస్తున్నారు.

ఇక ఇప్పటి పరిస్థితినే చుస్తే పదిమంది బ్రాహ్మణులలో ఒకరు లేక ఇద్దరు తప్ప వరకట్నాన్ని అడగట్లేదు అనే ఒక చిన్న సర్వే ద్వారా ఇటీవల తేలింది. అమ్మాయి చదువుకుని ఉండి ఉద్యోగం చేయగలిగే అర్హతలు ఉంటె చాలని వారు అంటున్నారు లేక ఉంద్యోగం చేస్తూ ఉంటె పరవాలేదని మరికొందరు కుటుంబాలు పెళ్లిళ్లు చేసుకొంటున్నారు. అంటే అబ్బాయి తో సమానంగా అమ్మాయిలను ఇప్పటి బ్రాహ్మణా సమాజం గుర్తించటం హర్షణీయం. అలాగే ఇతర కులస్తులు కూడా అలోచించి ఆచరిస్తే బావుంటుంది.



P.Hussain Khan, M.Sc. NRI Returned
Editor & Publisher - Rajadhani Vartalu
Founder : Vastitude Media Pvt. Ltd.
facebook.com/rajadhanivartaludaily
youtube.com/rajadhanivartalu
rajadhanivartalu.com
rajadhanivartalu@gmail.com
Ph: 9440662699

## "సర్వేపల్లిలో శరవేగంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం" -కాకాణి




రాజధాని వార్తలు, డెస్క్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లిగూడూరు మండలంలో "నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమంలో భాగంగా చిన్న చెరుకూరు గ్రామంలో "వై.యస్.ఆర్. జగనన్న కాలనీ" లో నిర్మించతలపెట్టిన ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.

ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు కరెంటు మీటర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకాణి.

☞ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 30 లక్షల పైచిలుకు కుటుంబాలకు ఇళ్లస్థలాలు అందించడంతో పాటు, తొలి విడతలో 15 లక్షల పైచిలుకు కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం.

☞ ఇళ్ల స్థలాలకు ప్రభుత్వ భూములు అందుబాటులో లేకున్నా, ప్రభుత్వ భూములు ఉండికూడా వివాదాల్లో ఉన్నా, ప్రైవేటు వ్యక్తుల దగ్గర భూములు కొనుగోలు చేసి, అభివృద్ధి చేసి, అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు అందించాం.

☞ సర్వేపల్లి నియోజకవర్గంలో 20 వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంతో పాటు, తొలివిడతగా 7,422 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం.

☞ కొత్తగా ఇళ్లు నిర్మించుకునే కాలనీలలో రోడ్లు, తాగునీరు, కరెంటు లాంటి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.

☞ సర్వేపల్లి నియోజకవర్గంలో కొత్తగా ఇల్లు నిర్మించతలపెట్టిన కాలనీలలో వసతి సదుపాయాల కోసం 60 కోట్ల రూపాయలు మంజూరు చేశాం.

☞ ప్రభుత్వ అధికారులు ఇళ్ల నిర్మాణంలో అండగా నిలిచి, పేదవాడి స్వంత ఇంటి కల నెరవేరేందుకు సహకరించాలి.

☞ సర్వేపల్లి శాసనసభ్యునిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలను అమలు పరుస్తూ, కోవిడ్ కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం.

☞ సర్వేపల్లి నియోజకవర్గంలో కోవిడ్ నివారణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో, కేసులు తగ్గుముఖం పట్టాయి.

☞ తోటపల్లిగూడూరు మండలంలోని చిన్న చెరుకూరు గ్రామానికి, అధికార పార్టీ శాసనసభ్యునిగా రెండేళ్ల పదవి కాలంలో సిమెంటు రోడ్లు, సిమెంటు డ్రైన్లు, తాగునీరు కల్పించేందుకు 2 కోట్ల 16 లక్షల రూపాయలు మంజూరు చేశాం.

☞ ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, రెండు సార్లు శాసన సభ్యునిగా అవకాశమిచ్చిన సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి నిశాయశక్తులా కృషి చేస్తా.

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us: 9440662699
RAJADHANIVARTALU.COM

## ప్రాణం కాపాడతారా... వదిలేస్తారా!!...

◆ తక్షణమే స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని...

◆ బ్లాక్ ఫంగస్ సోకిన యువతికి సకాలంలో స్పందించి ప్రాణం కాపాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని...

◆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని ఆదేశాలతో కదిలిన ఒంగోలు GGH హాస్పిటల్ వైద్యులు...

◆మంత్రి ఆళ్ల నాని ఫోన్ కాల్ తో క్షణాల్లో బ్లాక్ ఫంగస్ తో ప్రాణాపాయంతో కొట్టు మిట్టడుతున్న పద్మ కు ఒంగోలు GGH హాస్పిటల్ లో జాయిన్ చేసుకున్న సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీ రాములు...

◆ క్షణాల్లో ఒక పేద మహిళ కు సకాలంలో వైద్యం అందించే ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని...

◆శర వేగంగా పద్మ కు వైద్య చికిత్స అందిస్తున్న ఒంగోలు GGH వైద్యులు...

◆ప్రాణంపై ఆశ వదులుకున్న పద్మ ను ఆదుకొని తక్షణమే స్పందించి వైద్య సదుపాయం కల్పించిన ప్రాణ ధాత రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నానికి ధన్యవాదములు తెలిపిన పద్మ కుటుంబ సభ్యులు... 🙏🙏

ప్రకాశం జిల్లా ఒంగోలుకు ఒక ఆటో డ్రైవర్ భార్య పద్మ కు బ్లాక్ ఫంగస్ వ్యాధి సోకింది...ఒంగోలు లోని వసుధ కళ్యాణ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చేరి చికిత్స పొందిన పద్మ...అయితే ప్రైవేట్ హాస్పిటల్ లో రెండున్నర లక్షలు తీసుకొని వైద్యం అందించకుండా బ్లాక్ ఫంగస్ పెషేంట్ ను 5వ తేది శనివారం డిచార్జీ చేసి ప్రేవేటు ఆసుపత్రి వైద్యులు చేతులు ఎత్తేశారు.. దీనితో దిక్కు తోచని పరిస్థితిలో ప్రాణాన్ని అర చేతిలో పెట్టుకొని తీవ్ర అనారోగ్యంతో ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లిన పద్మ కుడాక్టర్స్ నిబంధనలు పేరుతో చుక్కలు చూపించారు...ఈ పరిస్థితిలో బ్లాక్ ఫంగస్ సోకిన పద్మ ప్రాణ భయంతో దిక్కు తోచని స్థితిలో ఒంగోలు లోని తన పుట్టింటికి వెళ్లి ఆవేదనతో రోదిస్తున్నారు...

ఒంగోలులో వైస్సార్సీపీ కార్యకర్త నరాల రమణ రెడ్డి కి బ్లాక్ ఫంగస్ సోకిన పద్మ కుటుంబ సభ్యులు ఫోన్ లో వైద్య సహాయం కోరారు...వెంటనే ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ కి పెషేంట్ పద్మ ను వైద్యం కోసం పంపిస్తే నిబంధనలు పేరుతో ఆధార్ కార్డు లో కృష్ణా జిల్లా అని ఉందని ఒంగోలు GGH వైద్యులు జాయిన్ చేసుకోకుండా నిరాకరించారు...

దీనితో తిరుపతిలో ఉన్న దిశా పేపర్ జర్నలిస్ట్ కాశీ విశ్వనాథ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నానికి విజ్ఞాపన చేస్తూ బ్లాక్ ఫంగస్ సోకిన పద్మ ను ఆదుకోవాలని సోషల్ మీడియా లో ట్రోల్ చేశారు...

బ్లాక్ ఫంగస్ సోకిన పద్మ కు న్యాయం చేయాలని సోషల్ మీడియాలో ఆదివారం మధ్యాహ్నం 3గంటలు ప్రాంతంలో వచ్చిన కధనంపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తక్షణమే స్పందించి ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీ రాములతో ఫోన్ లో మాట్లాడి వెంటనే పద్మ ను హాస్పిటల్ లో జాయిన్ చేసుకొని మెరుగైన వైద్యం అందించాలని అదేశించారు...

మంత్రి ఆళ్ల నాని ద్రుష్టికి వచ్చిన నిముషాలల్లో బ్లాక్ ఫంగస్ సోకిన పద్మ ఒంగోలు GGHలో జాయిన్ కావడానికి చర్యలు తీసుకున్నారు...

మానవతతో స్పందించి గవర్నమెంట్ హాస్పిటల్స్ లో పేద వాళ్ల కు కొండంత అండని నిరూపించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని...

## వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ లోపోస్టుల భర్తీ -జెసి ఎల్.శివశంకర్ :

కృష్ణా జిల్లాలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ లో ఉన్న 22 ఆరోగ్యమిత్ర, 6గురు టీం లీడర్స్ ను అవుట్ సోర్సింగ్ పద్దతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) ,జిల్లా కోవిడ్ నోడల్ అధికారి ఎల్.శివశంకర్ ఒక ప్రకటనలో కోరారు.

అర్హులైన అభ్యర్థులు జూన్ 9 వ (9.6.2021) తేదీలోపు తమ రెస్యూమ్ తో నకలు సర్టిఫికేట్స్ జతచేసి ( డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్, జిల్లా కో ఆర్డినేటర్,స్టేట్ గెస్ట్ హౌస్ కాంపౌండ్,సూర్యారావు పేట, పిడబ్ల్యూడి గ్రౌండ్స్ వద్ద,విజయవాడ) పంపించాలని,సంబంధిత వివరాలకై www.krishna. ap. gov.in లో చూడవచ్చు నని తెలిపారు. విజయవాడలో నిర్వహించే పరీక్షా, ఇంటర్వ్యూ ల వివరాలను అభ్యర్థులకు ఫోన్ ద్వారా ఎక్కడ హాజరు కావాలో తెలియజేయబడుతుందన్నారు..

## రాబోయే నెల రోజుల్లో 45 ఏళ్లు పైబడిన వారందరికీ వ్యాక్సిన్ పూర్తి

1 వ పేజీ తరువాయి

45 ఏళ్లు పైబడిన వారికి 53.08 శాతం మేర కనీసం ఒక డోసు వ్యాక్సిన్ వేశామన్నారు. రాష్ట్రంలో 45 ఏళ్లు పైబడిన వారికి 1,33,07,889 మంది ఉండగా, వారిలో. 18,66,082 మందికి రెండు డోసులు, 47,91,032 మందికి ఒక డోసు వేశామన్నారు. 45 ఏళ్లు పైబడిన జనాభాలో 50 శాతం మందికి కనీసం ఒక టీకా వేసినట్లు ఆయన తెలిపారు.

కరోనాతో కారంచేడు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఎన్ భాస్కరరావు తీవ్ర అస్వస్థతకు గురై, సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారన్నారు. డాక్టర్ భాస్కరరావుకు మెరుగైన వైద్యమందించడానికి రూ.1.50 కోట్లను సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సాయమందించారన్నారు. ఇటువంటి కేసులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు రూ.45 వేల నుంచి 70 వేల వరకూ పెంచిన స్టయిఫండ్ ను గతేడాది సెప్టెంబర్ నుంచి వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జనవరి నుంచి అమలు చేయాలని తొలుత భావించామని, సెప్టెంబర్ 2020 నుంచి పెంచిన స్టయిఫండ్ అందజేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారన్నారు. కొవిడ్ విధుల్లో పాల్గొంటున్న మూడో సంవత్సరం చదువుతున్న పీజీ విద్యార్థులకు కూడా పెరిగిన స్టయిఫండ్ ను అందించనున్నట్లు ఆయన తెలిపారు. పీజీ విద్యార్థులు ఏప్రిల్ 30 తరవాత విధుల్లోకి చేరారని, ఆనాటి నుంచి పెంచిన స్టయిఫండ్ అందిస్తామని తెలిపారు. వారి వార్షిక పరీక్షలను జులై లో నిర్వహించడానికి హెల్త్ యూనివర్శిటీ నిర్వహించనునందన్నారు. పరీక్షల్లో పాల్గొన్న జులై 31 వరకూ పెంచిన స్టయిఫండ్ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారన్నారు. రాష్ట్ర స్థాయి కొవిడ్ కమాండ్ కంట్రోల్ కమిటీ సమావేశం శనివారం జరిగిందన్నారు. ఈ సమావేశంలో థర్డ్ వేవ్ వస్తుందన్న సూచనల మేరకు, ఎంతమంది కరోనా బారిన పడతారో అంచనా వేసి వైద్య పరికరాలు, మందులు కొనుగోలుపైనా, ఐసీయూ బెడ్లు ఏర్పాటుపైనా చర్చించామన్నారు. జిల్లాల వారీగా డేటా సేకరించిన తరవాత ఆ కమిటీ ఇచ్చే రిపోర్టును సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు.

## బదిలీ...

శ్రీకాకుళం కలెక్టర్ జె.నివాస్ బదిలీ

శ్రీకాకుళం కలెక్టర్గా ఎల్.ఎస్.బాలాజీరావు నియామకం

అనంతపురం కలెక్టర్ గంధం చంద్రుడు బదిలీ

అనంతపురం కలెక్టర్గా నాగలక్ష్మి నియామకం

కృష్ణా జిల్లా కలెక్టర్గా జె.నివాస్ నియామకం

చిత్తూరు జాయింట్ కలెక్టర్గా వెంకటేశ్వర్ నియామకం

అనంతపురం జాయింట్ కలెక్టర్గా టి.నిశాంతి నియామకం

పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్గా రోనకి గోపాలకృష్ణ నియామకం

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్గా విశ్వనాథం నియామకం

కడప జాయింట్ కలెక్టర్గా ధ్యానచంద్ర నియామకం

తూ.గో జాయింట్ కలెక్టర్గా జాహ్నవి నియామకం

కర్నూలు జాయింట్ కలెక్టర్గా ఎన్.మౌర్య నియామకం

కృష్ణా జాయింట్ కలెక్టర్గా ఎస్.ఎన్.అజయ్కుమార్ నియామకం

గుంటూరు జాయింట్ కలెక్టర్గా అనుపమా అంజలి నియామకం

నెల్లూరు జాయింట్ కలెక్టర్గా విదేహ్ కేర్ నియామకం

పశ్చిమగోదావరి జాయింట్ కలెక్టర్గా ధనుంజయ్ నియామకం

విశాఖ జాయింట్ కలెక్టర్గా కల్పనా కుమారి నియామకం

విజయనగరం జాయింట్ కలెక్టర్గా మయూర్ అశోక్ నియామకం

శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్గా హిమాన్షు కౌశిక్ నియామకం

ఏపీ ఆగ్రోస్ ఎండీగా ఎస్.కృష్ణమూర్తి

గ్రామ వార్డు సెక్రటరీ డైరెక్టర్గా గంధం చంద్రుడు నియామకం

## సీఎం జగన్ రెడ్డి గారూ విద్యార్థుల్నిబలి చేయొద్దు

**- టెన్త్, ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రద్దు చేయాలి**

**- తుగ్లక్ నిర్ణయాలతో విద్యాసంవత్సరం గందరగోళం**

**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

మతితప్పిన ముఖ్యమంత్రి జగన్రెడ్డి పరీక్షలపై తీసుకుంటోన్న తుగ్లక్ నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారనుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది కూడా ఇలాగే రెండు సార్లు పరీక్షలు వాయిదా వేసి, చివరకు రద్దు చేశారని, ఈ ఏడాది కూడా మళ్లీ అదే తప్పు చేస్తున్నారని పేర్కొన్నారు.

ముందుచూపులేని జగన్ రెడ్డి నిర్ణయాలతో విద్యాసంవత్సరం గందరగోళంలో పడనుందన్నారు. జూలైలో పరీక్షలు పెడితే, వాల్యూయేషన్కి నెలన్నరకిపైగానే సమయం పడుతుందని, ఫలితాలు వచ్చేసరికి సెప్టెంబర్ నెల వచ్చేస్తుందన్నారు. రీవాల్యుయేషన్, అడ్మిషన్లు ప్రక్రియ పూర్తిచేసేసరికి అక్టోబర్ నెల గడిచిపోతుందన్నారు. ప్రతీ ఏటా జూన్ లో ప్రారంభం కావాల్సిన విద్యాసంవత్సరాన్ని అక్టోబర్ లో ప్రారంభించి నాలుగు నెలల్లో ముగించడం విద్యార్థులకు ఏం మేలు చేస్తుందో జగన్రెడ్డి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రకటనలు, నిర్ణయాలు చూస్తుంటే ఆయన మతి తప్పినట్లు స్పష్టమవుతోందని అనుమానం వ్యక్తం చేశారు. 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు గల వారికి, సెప్టెంబర్ దాకా వ్యాక్సిన్లు ఇవ్వలేమని సీఎం చెప్పారన్నారు. అంటే పిల్లలకు ఇప్పట్లో వ్యాక్సిన్ వచ్చే అవకాశం లేదని తేలిందని, అదే నెలలో పిల్లలపై తీవ్ర ప్రభావం చూపే థర్డ్ వేవ్ పొంచి వుందని పరిశోధకులు హెచ్చరించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

కోవిడ్ భయంతో 30 మంది కూడా ఉండని క్యాబినెట్ సమావేశం నిర్వహించలేని మీరు, లక్షలాది మంది పిల్లలకు పరీక్షలు పెట్టి ప్రమాదంలోకి నెట్టేస్తారా అని సీఎంని ప్రశ్నించారు. సిబిఎస్ఈ, ఐసిఎస్ఈతో పాటుగా, 14 రాష్ట్రాలు 10, 11 తరగతుల పరీక్షలు రద్దు చేస్తే, మొండిగా ఇంకా పరీక్షలు నిర్వహిస్తామంటూ మతి తప్పిన నిర్ణయాలెందుకు అని జగన్రెడ్డిని నిలదీశారు. ఇక వాయిదాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల జీవితాలతో ఆటలాడటం ఆపి పది,ఇంటర్ మొదటి ఏడాది పరీక్షలు రద్దు చేసి విద్యార్థులను పాస్ చెయ్యాలని డిమాండ్ చేసారు.

## తాత, తండ్రిని కోల్పోయిన ఇంటర్ విద్యార్థికి నారా లోకేష్ భరోసా...

**- అన్నగా అండగా వుండి, చదివిస్తానని హామీ**

కోవిడ్తో తాతయ్య, తండ్రిని కోల్పోయిన ఇంటర్ విద్యార్థి చెరుకూరి లోకేష్ కృష్ణకి అన్నగా అండగా నిలుస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. లోకేష్ కృష్ణ చదువు కొనసాగించేందుకు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఇటీవల ఇంటర్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లడంతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కోవిడ్ సెకండ్ వేవ్ తీవ్రంగా వున్న దశలో దేశమంతా పరీక్షలు రద్దు చేస్తే, ఏపీలో పరీక్షలు పెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు అని ప్రభుత్వానికి లేఖలు రాశారు, జగన్రెడ్డి గవర్నమెంట్ స్పందించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో డిజిటల్ టౌన్హాల్ మీటింగ్ నిర్వహించారు. పరీక్షలు వద్దంటూ లక్షలాది మంది తమ అభిప్రాయాలను తెలియజేశారు. అందరి అభిప్రాయాలతో గవర్నర్ గారికి కూడా నారా లోకేష్ లేఖ రాశారు. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్లో జాయిన్ అయిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి చెరుకూరి లోకేష్ కృష్ణ మాట్లాడుతూ తన ఇంట్లో అందరికీ కోవిడ్ పాజిటివ్ వచ్చిందని, తాతయ్య ఒకచోట, నాన్న ఒక చోట చికిత్స పొందుతున్నారని తాను కూడా కోవిడ్ బారినపడ్డానని, పరీక్షలు ఎలా రాయగలనని ఆవేదన వ్యక్తం చేశాడు.

హెూం ఐసోలేషన్లో వున్న లోకేష్ కృష్ణ జాతీయ మీడియాతో కూడా తన దుస్థితి వివరించి, పరీక్షలు వాయిదా వేయాలని కోరాడు. అంతా వద్దన్నా పరీక్షలు నిర్వహణకే ప్రభుత్వం కట్టుబడి వుండడంతో విద్యార్థుల ప్రాణాల రక్షణ కోసం నారా లోకేష్ న్యాయపోరాటం ఆరంభించారు. హైకోర్టు సూచనలతో ప్రభుత్వం ఎట్టకేలకు పరీక్షలు వాయిదా వేసింది. చెరుకూరి లోకేష్ కృష్ణ తాతయ్య మల్లికార్జునరావు మే 7 న, తండ్రి వెంకట సుబ్బారావు మే 9న కోవిడ్కి చిక్సిత పొందుతూ మృతి చెందారు.

నాయనమ్మ,అమ్మ,లోకేష్ కృష్ణ కూడా కరోనా బారిన పడి కోలుకున్నారు. తాతయ్య, తండ్రిని కోల్పోయిన ఇంటర్ విద్యార్థి లోకేష్ కృష్ణకి అండగా వుంటానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కరోనా మహమ్మారికి కుటుంబ పెద్దల్ని కోల్పోయిన విద్యార్థికి అన్నగా అండగా వుంటానని భరోసా నింపారు.

Covid helpline Number
104

**మంగళగిరి** : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసు పెట్టటాన్ని నిరసిస్తూ కరోనా కొత్త వేరియంట్ గురించి మాట్లాడిన మంత్రి సిదిరి అప్పలరాజు పై కూడా కేసు నమోదు చేయాలని కోరుతూ మంగళగిరి పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, తిరువీధుల సతీష్, తిరుమల పానకాలు, ప్రగడ నాగేశ్వరరావు తదితరులు

## చైత పన్నులు ఆపాలి అని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిది అక్కల రామ మోహన రావు

జగన్ మోహన రేడ్డి గారికి జనసేన పార్టీ విన్నపము

♦ 14 నెలలు గా కరోనా తో ఆర్థికంగా ఇబందులు పడుతున్న ప్రజల పై కొత్తగా చైత పన్నులు మోపడం సబబు కాదని తక్షణమే వాటిని నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

♦ కరంట్ బిల్లులు ఆర్థికంగా ఇబందులు పడుతున్న ప్రజల కు ఏప్రిల్, మే, జూన్, జులై నెలలు సంబందించిన కరంట్ బిల్లులు రద్దు చేయాలి.

♦ 14 నెలలు గా ప్రవేటు స్కూల్స్ యాజమాన్యం అనేక రకాలుగా ఆర్థికంగా ఇబందులు పడుతూ స్కూల్స్ నడపటం కష్టంగా ఉంది

♦ స్కూల్స్, కాలేజీ లో పనిచేస్తున ప్రవేటు టీచర్స్, లేక్చుర్స్ 14 నెలలు గా పని లేక ఆర్థికంగా ఇబందులు పడుతున్నారు. వారి అందరిని ఆర్థికంగా ఆడుకోవాలని కోరుచున్నాము.

లి బిల్డింగ్ వర్కర్స్ 2 సంవత్సరాలనుండి ఇసుక లేక సరిగ్గా పనులు లేక ఇబ్బంది పడుతున్న వారికీ వారు కష్టపడి దాచుకున్న PF సుమారు 1500 కోట్లు ఉంది ఆ నిది నుండి వారికీ నెలకు 10, 000 వేలు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోచున్నాము.

♦ పనికి ఆహారం పధకం కింద రోజువారి కూలీలు వ్యవసాయ కూలీలు అనేక మంది పనులు లేక ఇబందులు పడుతున్న వారికీ పనికి ఆహార పథకం కింద ఎక్కువ రోజులు పని కల్పించాలని కోరుకుంటున్నాము.

♦ చైత పన్నులు ఆపాలని బిల్డింగ్ వర్కర్స్ ని రోజు వారి కూలీలను ఆదుకోవాలని జనసేన పార్టీ పవన్ కళ్యణ్ గారి తరుపున డిమాండ్ చేస్తున్నాము.

-అక్కల రామ మోహన్ రావు ( గాంధి )
ఇన్ ఛార్జ్ మైలవరం
నియోజకవర్గం,రాష్ట్ర అధికార ప్రతినిధి

## జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలంటూ కుప్పంలో జెండా ఆవిష్కరణ

చిత్తూరు: జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని ఆయన ఫ్యాన్స్ నూతన జెండా తయారు చేసి ఆవిష్కరించారు. కుప్పం మండలం మంకలదొడ్డి పంచాయములకలపల్లి గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు ఇలా తమ అభిమానాన్ని చాటుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ను రాజకీయాల్లోకి తీసుకురావాలని జనవరి చంద్రబాబు పర్యటించనప్పుడు ఆయన దృష్టికి కూడా తీసుకెళ్లారు. అయితే జూనియర్ ఎన్టీఆర్ త్వరగా రావాలని ఫ్యాన్ కోరుకుంటున్నారు.

## మంగళగిరి పట్టణం లో నారా లోకేష్ గారు పంపిన పెళ్ళికానుక అందజేత

♦ మంగళగిరి టౌన్, పార్క్ రోడ్ లో మోడి వెంకటేశ్వర్లు గారి కుమార్తె వివాహానికి హాజరై...



**మంగళగిరి:** నూతన వధూ వరులు "వెంకట దీప్తి - ప్రేమ సాయి రామకృష్ణ "లకు నారా లోకేష్ గారు పంపిన పెళ్ళికానుక ను అందజేసిన నియోజకవర్గ తెలుగుమహిళా విభాగం అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, బైరుబోయిన శివశంకర్, బైరుబోయిన శ్రీనివాసరరావు ఆరుద్ర బోయరాజు,చీకుల వెంకటేశ్వరరావు తదితరులు

NANI
SWEETS
MANGALAGIRI
8374220220
9989229799

# వెహికల్ ఇంజన్లకు ఇథనాల్-టెన్షన్

- పెట్రోల్‌లో ఇథనాల్ శాతం పెంచాలన్న కేంద్రం
- ఇథనాల్ శాతం పెరిగితే ఇంజన్‌పై ప్రభావం ?
- ఇథనాల్ శాతం పెంపుపై మిశ్రమ స్పందన

**రాజధాని వార్తలు, డెస్క్:** కేంద్రం ప్రకించిన ఇథనాల్ రోడ్‌మ్యాప్ 2020-25పై ఆటోమోబైల్ పరిశ్రమపై ఎటువంటి ప్రభావం పడనుంది. పెట్రోల్‌లో ఇథనాల్ శాతం 20కి పెరిగితే ఇంజన్లపై ఏ విధమైన ప్రభావం ఉంటుంది. సాంకేతిక సమస్యలు తలెత్తుతాయా ? మెయింటనెన్స్ పెరుగుతుందా ? ఇలా అనేక సందేహాలు ఇటు పరిశ్రమ వర్గాల నుంచి అటు వాహనదారుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. దీనికి సంబంధించి ఆటోమొబైల్ రంగ నిపుణులు ఏమంటున్నారంటే...

### 20 శాతం ఇథనాల్

కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పెట్రోలు దిగుమతి భారాన్ని తగ్గించుకునేందుకు లీటరు పెట్రోలులో ఇథనాల్ శాతాన్ని రాబోయే రోజుల్లో 20 శాతానికి పెంచాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. 2025 కల్లా ఈ లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. అందుకు తగ్గట్టుగా ఇథనాల్ ఉత్పత్తిని పెంచాలంటూ ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు

### 2014 నుంచి

పెట్రోలులో ఇథనాల్‌ని మిక్స్ చేయడం 2014 నుంచి ప్రారంభమైంది. మొదట 1 నుంచి 1.5 శాతం వరకు ఇథనాల్ కలిపేవారు. ప్రస్తుతం లీటరు పెట్రోలులో 8.5 శాతం ఇథనాల్ కలిపి చమురు సంస్థలు విక్రయిస్తున్నాయి. దీన్ని రాబోయే మూడేళ్లలో 20 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### ఇంజన్లపై ప్రభావం ?

కార్లను తయారు చేసేప్పుడు స్వచ్ఛత ఎక్కువగా పెట్రోలు, డీజిల్‌లు ఉపయోగించేలా డిజైన్ చేస్తారు. పెట్రోలు స్వచ్ఛత తగ్గితే సాధారణంగానే ఇంజనుపై ప్రభావం ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. మరోవైపు సాధారణంగా పెట్రోలుకు మండే స్వభావం ఎక్కువ. తద్వారా ఇంజన్‌కి ఎక్కువ మొత్తంలో ఉష్ణశక్తి లభిస్తుంది. పెట్రోలుతో పోల్చినప్పుడు ఇథనాల్‌కి మండే స్వభావం తక్కువగా ఉంటుంది. పెట్రోలులో ఇథనాల్ శాతం పెరిగితే క్రమంగా ఇంజన్ సామర్థ్యం తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### ఇథనాల్ తినేస్తుంది

ఇథనాల్ కరోసివ్ లక్షణం కలిగి ఉంటుంది. ముఖ్యంగా ప్లాస్టిక్, రబ్బర్ పదార్థాలను ఇథనాల్ కాలక్రమేనా తినేస్తుంది. పెట్రోల్‌లో ఇథనాల్ శాతం పెరిగితే ట్యాంకు పెట్రోలు పోయడం దగ్గర నుంచి ఇంజన్‌లో శక్తి వెలువడే వరకు ఇంజన్, వాహనం విడిభాగాలు ఇథనాల్ కారణంగా చెడిపోయే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం 8.5 శాతం ఇథనాల్ కలిసిన పెట్రోల్ దేశవ్యాప్తంగా ఉపయోగిస్తున్నా పెద్దగా సమస్యలు రాలేదు , కాబట్టి 20 శాతం ఇథనాల్ కలిపినా సమస్యలు రాకపోవచ్చనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతోంది.

### అయోమయం

కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంతో అన్ని కార్లు, వాహనాల తయారీ సంస్థలు ఎలక్ట్రిక్ వాహనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాయి. అంతకు ముందు బీఎస్ 6 ప్రమాణాలకు తగ్గట్టు ఇంజన్ డిజైన్లలో మార్పులు చేశాయి. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఇథనాల్ శాతం పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడం తమ లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆటోమొబైల్ పరిశ్రమ వర్గాలు అయోమయంలో పడ్డాయి.

## కొత్త పేరుతో త్వరలో పబ్జీ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: పాపులర్ గేమ్ పబ్‌జీ గుర్తుందిగా.. కొద్ది రోజుల్లో బాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియా పేరుతో ఈ గేమ్ దర్శనమీయనుంది. అది కూడా కేవలం భారత్‌కే పరిమితం కానుందని దక్షిణ కొరియాకు చెందిన వీడియో గేమ్ డెవలపర్ క్రాఫ్టన్ వెల్లడించింది. చైనా యాప్స్‌కు అడ్డుకట్ట వేసే ప్రక్రియలో భాగంగా ప్లేయర్ అన్‌నోన్స్ బాటిల్‌గ్రౌండ్స్ (పబ్జీ) మొబైల్‌ను గతేడాది సెప్టెంబర్‌లో భారత ప్రభుత్వం బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే.

చైనాకు చెందిన ఇంటర్నెట్ కంపెనీ టెన్సెట్ భారత్‌లో పబ్జీని ఆఫర్ చేసింది. అయితే ఇక నుంచి ఈ గేమ్ అధికారం టెన్సెట్ ఇండియాకు లేదని పబ్జీ కార్పొరేషన్ స్పష్టం చేసింది. ఎప్పుడు ఈ గేమ్‌ను అందుబాటులోకి తెచ్చేదీ వెల్లడించనప్పటికీ కొత్త లోగోను కంపెనీ గురువారం ఆవిష్కరించింది. ఉచితంగానే గేమ్‌ను విడుదల చేయనున్నట్టు క్రాఫ్టన్ వెల్లడించింది. భారత్‌లో అనుబంధ కంపెనీ ఏర్పాటు చేసి ఇక్కడి మార్కెట్ కోసం ప్రత్యేక గేమ్‌ను ప్రవేశపెట్టనున్నట్టు గతేడాది నవంబర్‌లో పబ్జీ కార్పొరేషన్ ప్రకటించింది.

వ్యాపార పునరుద్ధరణ కోసం మాతృ సంస్థ అయిన క్రాఫ్టన్‌తో కలిసి సుమారు రూ.740 కోట్లు భారత్‌లో ఖర్చు చేయనున్నట్టు తెలిపింది. పబ్జీ డౌన్‌లోడ్స్ దేశంలో 17.5 కోట్లకుపైమాటే.

# పన్ను చెల్లింపుదారులకు - గుడ్ న్యూస్

- రేపే ఇన్‌కమ్ ట్యాక్స్ కొత్త పోర్టల్ ప్రారంభం

**రాజధాని వార్తలు, డెస్క్:** ఆదాయపు పన్ను శాఖ అనేక కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రజలు మరింత సులభంగా పన్నుల చెల్లించే విధంగా రేపు (జూన్ 7) కొత్త ఈ-ఫైలింగ్ పోర్టల్‌ను (www.incometax.gov.in) లాంచ్ చేయబోతుంది. ఐటీ రిటర్న్‌లను తక్షణమే అమలు జరిగే విధంగా ఈ కొత్త %వ-ఖీఱశ్రీఱఅస్త్ర% పోర్టల్ రూపొందిస్తున్నట్లు ఆదాయపన్ను శాఖ తెలిపింది. పోర్టల్ తో పాటు మొబైల్ యాప్‌ను కూడా విడుదల చేయనున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్(సీబీడీటీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. కొత్త ఈ-ఫైలింగ్ పోర్టల్ పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం అత్యుత్తమ అనుభవాన్ని అందించడానికి ఈ పోర్టల్ తీసుకొస్తున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్స్ (సీబీడీటీ) తెలిపింది.

ఆదాయపు పన్ను పోర్టల్‌లో అందుబాటులో ఉండే అన్ని ముఖ్యమైన ఫీచర్లు మొబైల్ యాప్‌లో కూడా అందుబాటులో ఉంటాయి. దీంతో మొబైల్ నెట్‌వర్క్‌తో ఎప్పుడైనా, ఎక్కడైనా యాప్‌ను యాక్సెస్ చేయవచ్చు. దీని వల్ల పన్ను సంబందిత విషయాల్లో అవగాహన లేని వారు కూడా సులభంగా పన్ను చెల్లించేలా రూపొందించినట్లు పేర్కొంది. ఆదాయపు పన్ను రిటర్న్(ఐటీఆర్) ఇక నుంచి ధాఖలు చేయడం సులభం. ఐటీఆర్ 1, 4 (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్) ఐటీఆర్ 2(ఆఫ్‌లైన్) కోసం పన్ను చెల్లింపుదారులకు సహాయపడేలా ఇంటరాక్టివ్ ప్రశ్నలతో ఉచిత ఐటీఆర్ తయారీ సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉంది. పన్ను చెల్లింపుదారుల ప్రశ్నలకు త్వరగా స్పందించడానికి కొత్త కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు సీబీడీటీ తెలిపింది. వీటితో పాటు కొత్త టాక్స్ పేమెంట్ సిస్టమ్ జూన్ 18న ప్రారంభం అవుతుందని సీబీడీటీ తెలిపింది. ఇంటరాక్షన్లు, అప్‌లోడ్‌లు, పెండింగ్ యాక్షన్లు ఒకే డ్యాష్ బోర్డుపై కన్పిస్తాయని ఆదాయపు పన్ను శాఖ వివరించింది.

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us: 94406 62699

## District COVID-19 Call Centers (24X7)

| Sl. No | District | Call Center Number |
|---|---|---|
| 1 | Srikakulam | 6300073203 |
| 2 | Vizianagaram | 08922-227950<br>9494914971 |
| 3 | Visakhapatnam | 0891-2501255, 0891-2501256, 0891-2501257 |
| 4 | East Godavari | 8842356196 |
| 5 | West Godavari | 18002331077 |
| 6 | Krishna | 9491058200 |
| 7 | Guntur | 0863-2271492 |
| 8 | Prakasam | 7729803162 |
| 9 | SPSR Nellore | 9618232115 |
| 10 | Chittoor | 9849902379 |
| 11 | YSR Kadapa | 08562-245259 |
| 12 | Anantapur | 08554-277434 |
| 13 | Kurnool | 9441300005 |

State Control Room Number: 0866 2410978
Health Advisory Helpline: 104

## ఫ్యాషన్ మార్కెట్ ధమాల్

- సెకండ్ వేవ్ దెబ్బతో పరిశ్రమ కుదేలు
- రెండేళ్ల వరకు కొనసాగనున్న కష్టాలు
- ఫ్రాంచైజీల భవిష్యత్ అగమ్యగోచరం

హైదరాబాద్, కోవిడ్-19 సెకండ్ వేవ్ అన్ని రంగాలనూ దెబ్బ తీసింది. ముఖ్యంగా ఫ్యాషన్ ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తోంది. మొదటి వేవ్ నుంచి పరిశ్రమ కోలుకుంటున్న సమయంలో సెకండ్ వేవ్ ఒక్కసారిగా ముంచెత్తడంతో విక్రయాలు ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. దుస్తులు, పాదరక్షలు, సుగంధ పరిమళాలు, చేతి గడియారాలు, లెదర్ వస్తువులు, యాక్సెసరీస్.. వస్తువు ఏదైనా గతంలో వీటి కోసం ఇబ్బడిముబ్బడిగా ఖర్చు చేసిన కస్టమర్లు ఇప్పుడు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విక్రయాలు తగ్గడంలో వర్క్ ఫ్రం హోమ్ ప్రభావమూ ఉంది.

### అత్యవసరాలకే ప్రాధాన్యత..

మహమ్మారి లక్షలాది కుటుంబాలను ఆర్థిక కష్టాల్లోకి నెట్టింది. దీంతో ప్రజలు అత్యవసరాలకే ప్రాధాన్యత ఇస్తుండడంతో ఫ్యాషన్ మార్కెట్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. సెకండ్ వేవ్ దెబ్బకు దాదాపు 49 శాతం మంది ఆర్థిక కష్టాలతో సావాసం చేస్తున్నట్లు వే2న్యూస్ ఇటీవలి సర్వేలో తేలింది. విపరీతంగా పెరిగిన ఆస్పత్రి ఖర్చులు, ఉద్యోగాలు కోల్పోవడం, సరైన వేతనాలు లేక, జీతాల్లో కోత పడటంతో కొనుగోలు శక్తి తగ్గిందని కస్టమర్లు తెలిపారు. పౌష్టికాహారం, ఇంటి అవసరాలు, పరిశుభ్రత ఖర్చులు పెరిగినట్లు వారు చెప్పారు. ఫ్యాషన్ రంగంలోని రిటైలర్లకు కోవిడ్%--%19 ముందస్తు స్థాయి రికవరీకి రెండేళ్లు పడుతుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ఇటీవలి తన నివేదికలో వెల్లడించింది. డిసెంబర్ త్రైమాసికంలో 70 శాతం అమ్మకాలు నమోదు చేసిన పరిశ్రమ.. మార్చి నుంచి ఒక్కసారిగా కరోనా కేసులు పెరగడంతో కుప్పకూలిందని తెలిపింది.

### రద్దు అవుతున్న ఆర్డర్లు..

సాధారణ విక్రయాలతో పోలిస్తే ఏప్రిల్‌లో అమ్మకాలు 25 శాతం లోపే నమోదయ్యాయని క్లాతింగ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. 50 శాతంపైగా ఆర్డర్లు రద్దు అయ్యాయని, బాకీలు 25 శాతంలోపే వసూలు అవుతున్నాయని వెల్లడించింది. దీనినిబట్టి రిటైల్ మార్కెట్లో పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. లెనిన్ దుస్తులు, పర్ఫ్యూమ్స్, లెదర్ వస్తువులు, యాక్సెసరీస్ అమ్మకాలు దాదాపు లేనట్టేనని విక్రేతలు అంటున్నారు. దుస్తుల అమ్మకాలు 10-15 శాతం మించట్లేదని వారు అంటున్నారు. రెండేళ్ల వరకు పరిశ్రమకు ఇబ్బంది తప్పదని సీఎంఆర్ షాపింగ్ మాల్స్ చైర్మన్ మావూరి వెంకటరమణ సాక్షి బిజినెస్ బ్యూరోకు తెలిపారు. వ్యయాలను నియంత్రించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవడం తప్ప మరో మార్గం లేదన్నారు.

**చిన్న బ్రాండ్స్ కనుమరుగు..**

దేశంలో ఫ్యాషన్ మార్కెట్లో తయారీతోపాటు విక్రయంలో 10 శాతం కంపెనీలు ఉన్నట్టు సమాచారం. 90 శాతం కంపెనీలు మార్కెటింగ్‌కే పరిమితమయ్యాయి. ఇక బ్రాండ్ ఔట్‌లెట్ల విషయంలో కంపెనీల నిర్వహణలో 35 శాతం దుకాణాలు ఉన్నాయి. మిగిలినవి ఫ్రాంచైజీలు నిర్వహిస్తున్నారు. బ్రాండ్ వాల్యూ, బ్రాండ్ ఈక్విటీ, ప్రకటనల వాటా, ప్రమోషన్స్ పేరుతో లక్షలాది రూపాయలు ఫ్రాంచైజీలు చెల్లించుకోవాలి. ఇంత పెద్ద మొత్తంలో వ్యయం చేసి ఔట్‌లెట్లను తెరిచిన ఫ్రాంచైజీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. నగదు చెల్లించి కొనుగోలు చేసిన స్టాక్ అమ్ముడుపోకుండా పేరుకుపోయాయి. కస్టమర్లు ఆన్‌లైన్‌కు మళ్లడం, ఆఫ్‌లైన్ సేల్స్ లేకపోవడం, అద్దెల భారంతో వర్తకులు నష్టాలను మూటగట్టుకుంటున్నారని రిటైల్ రంగ నిపుణులు కలిశెట్టి నాయుడు తెలిపారు. సెకండ్ వేవ్ ప్రభావంతో చిన్న బ్రాండ్స్ కనుమరుగు అవుతాయని అన్నారు. నష్టాలను భరించగలిగే విక్రేతలు మాత్రమే నిలదొక్కుకుంటారని చెప్పారు.

# బంగారం రుణాలపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎంతెంత?

**రాజధాని వార్తలు, డెస్క్:** భారతీయులకు చాలా కాలం నుంచి బంగారం పట్ల బలమైన అనుబంధం ఉంది. అందుకే బంగారం ఎక్కువగా కొనుగోలు చేసే దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంటుంది. ఇలా కొన్న బంగారాన్ని ప్రజలు అమ్మడానికి ఇష్టపడరు. దానికి ఒక కారణం ఉంది. ఒకవేల ఏదైనా కఠిన పరిస్థితులు ఎదురైనప్పుడు, ఆర్థికంగా ఇబ్బందులు గురైనప్పుడు బంగారం ఆదుకుంటుంది అనే భరోసా వారిది. వారి ఆలోచనలకు తగ్గట్టుగానే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు కూడా తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి.

కఠిన పరిస్థితులలో డబ్బుల కోసం బంగారం తాకట్టుపెట్టి రుణాలు తెచ్చుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు అంతే తప్ప ఎక్కువగా అమ్మడానికి ఇష్టపడరు. అప్పులు ఇచ్చే వాళ్లు కూడా బంగారాన్ని మంచి తాకట్టు వస్తువుగా పరిగణిస్తారు. అందుకే కరోనా సమయంలో మణప్పురం గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు(ఎన్‌బీఎఫ్‌సీలు) ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మరింత ఎక్కువగా రుణాలు ఇస్తూ వాటిపై వడ్డీలు ఆర్జిస్తున్నాయి.

సాధారణ వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్ల కంటే బంగారం రుణాలపై వడ్డీ రేట్లు తక్కువగా ఉంటాయి. బంగారు నగలు, గోల్డ్ కాయిన్స్, గోల్డ్ బిస్కెట్లను తాకట్టు పెడతారు కాబట్టి బ్యాంకులు కూడా తక్కువ వడ్డీ రేట్లకే రుణాలు ఇస్తుంటాయి. వడ్డీ రేట్లు అనేవి బ్యాంకులు, ఫైనాన్సింగ్ ఇచ్చే సంస్థలను బట్టి మారుతూ ఉంటాయి. కస్టమర్ క్రెడిట్ హిస్టరీ ఆధారంగా ఈ వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ సంస్థల కన్నా బ్యాంకుల్లోనే బంగారం రుణాల వడ్డీ రేట్లు తక్కువగా ఉంటాయి.

సాధారణంగా బంగారం మార్కెట్ విలువలో 75శాతం కంటే ఎక్కువ రుణ మొత్తాన్ని ఇవ్వరు. బంగారు రుణాలకి సంబందించి బ్యాంక్‌కి, బ్యాంక్‌కి మధ్య మధ్య వ్యత్యాసం ఉంటుంది. వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు, ప్రీ-క్లోజర్ మరియు పార్ట్ ప్రీపేమెంట్ ఛార్జీలు, ఆలస్యంగా చెల్లింపు ఛార్జీలు, రుణ ధరఖాస్తు సౌలభ్యం మొదలైన వాటి కోసం ముందే తనిఖీ చేసుకోవాలి. తక్కువ వడ్డీకే బంగారం రుణాలు ఇస్తున్న ఎన్‌బీఎఫ్‌సీలు, బ్యాంకుల గురుంచి ఈ క్రింద తెలుసుకోండి. జూన్ 1, 2021న సంబంధిత వెబ్‌సైట్ల నుండి సేకరించిన డేటా ఇది.

| బ్యాంకు పేరు | వడ్డీ రేటు (ఏడాదికి) |
|---|---|
| Punjab & Sind Bank | 7.00% |
| Bank of India | 7.35% |
| State Bank of India | 7.50% |
| Canara Bank | 7.65% |
| Union Bank | 8.20% |
| Karnataka Bank | 8.49% |
| Indian Bank | 8.50% |
| UCo Bank | 8.50% |
| Federal Bank | 8.50% |
| Punjab National Bank | 8.75% |
| Jammu & Kashmir Bank | 8.85% |
| Central Bank | 8.85% |
| Indian Overseas Bank | 8.85% |
| HDFC Bank | 8.95% |
| Bank of Baroda Bank | 9.00% |
| Dhanalaxmi Bank | 9.50% |
| Karur Vyasya Bank | 10.10% |
| ICICI Bank | 11.00% |
| South Indian Bank | 11.95% |
| AXIS Bank | 12.50% |
| **NBFCs** | |
| IIFL Finance | 9.24% |
| Muthoot Finance | 11.90% |
| Bajaj Finserv | 12.00% |
| Manappuram Finance | 12.00% |

RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

EDUCATION
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

VENDORS
- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

HOSPITALS
- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

INSTITUTIONS
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

CHARITABLE
- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ వి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters Call Ram 9182147451

పెళ్లి పందిరి
- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్ అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

NANI SWEETS MANGALAGIRI 8374220220 9989229799

For all your DTP works call 940662699

# కరోనా థర్డ్ వేవ్-ఎస్‌బీఐ రిపోర్టు

- పిల్లలకు టీకాలపై దృష్టిపెట్టాలి: ఎస్‌బీఐ
- సరైన చర్యలతో ముప్పుకు అడ్డుకట్టవేయాలి
- 12-18 వయస్సు వారు సుమారు 15-17 కోట్లు

న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ ప్రకంపనలు ఇంకా చల్లారకముందే థర్డ్ వేవ్ ఆందోళన దేశ ప్రజలను వణికిస్తోంది. ముఖ్యంగా థర్డ్ వేవ్ ప్రభావం పిల్లలపై ఎక్కువగా ఉంటుందన్న అంచనాలు తల్లిదండ్రులను మరింత భయపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వరంగ దిగ్గజ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) వెలువరించిన అధ్యయన పత్రం కాస్త ఊరటనిస్తోంది. ఇతర దేశాల అనుభవాలతో పోలిస్తే థర్డ్ వేవ్ .. రెండో దశ అంత ఉధృతంగా ఉండవకపోవచ్చుని అంచనా వేసింది. అయితే మెరుగైన ఆరోగ్య సదుపాయాలు, 12-18 ఏళ్ల పిల్లలు, టీనేజర్లకు త్వరగా కరోనా టీకాలు వేయాలని పిలుపు నిచ్చింది.

'ఎకోర్యాప్' పేరుతో వెల్లడించిన ఈ నివేదికలో ఆర్థిక వ్యవస్థ పనితీరును విశ్లేషించింది. 2022 ఆర్థిక సంవత్సరానికి రియల్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) ప్రొజెక్షన్‌ను 10.4 శాతం నుంచి 7.9 శాతానికి తగ్గించింది ఎస్‌బీఐ. థర్డ్ వేవ్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం, వైద్య వసతులు మెరుగవుతుండటంతో ప్రభావం తక్కువగానే ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. తీవ్రంగా కరోనా బారిన పడిన దేశాల్లో సెకండ్ వేవ్ 108 రోజులపాటు కొనసాగగా థర్డ్ వేవ్ 98 రోజులకే పరిమితమైందని తెలిపింది. దీని బట్టి థర్డ్ వేవ్ తీవ్రత అంతగా ఉండకపోవచ్చని తెలిపింది.

అలాగే రానున్న థర్డ్‌వేవ్‌కు దేశం బాగా సిద్ధం కావాలని, తద్వారా తీవ్రమైన కేసుల రేటు తగ్గడంతోపాటు మరణాలు కూడా తగ్గుతాయని ఎస్‌బీఐ తన నివేదికలో తెలిపింది. సీరియస్ కేసుల ఉధృతి 20 శాతం నుండి 5 శాతానికి (మంచి ఆరోగ్య మౌలిక సదుపాయాలు, కఠినమైన టీకా విధానంతో) తగ్గితే, సెకండ్ వేవ్‌లో 1.7 లక్షలకు పైగా మరణాలతో పోలిస్తే థర్డ్ వేవ్‌లో మరణాల సంఖ్య గణనీయంగా 40వేలకు తగ్గుతుందని అంచనా వేసింది. ముఖ్యంగా పిల్లలకు టీకాలు వేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది. 12-18 వయస్సులో సుమారు 15-17 కోట్ల పిల్లలున్న దేశంలో ఒక అధునాతన వ్యూహాన్ని అనుసరించాలని సూచించింది. అలాగే ప్రభుత్వ అంచనాల ప్రకారం జూలై మధ్య నుండి రోజుకు ఒక కోటి టీకాలు వేయాలన్న లక్ష్యంపై సంతృ ప్తి వ్యక్తం చేసింది.

కాగా కరోనా సెకండ్ వేవ్ దేశంలో అల్లకల్లోలం సృష్టించింది. ఆక్సిజన్ కొరత, మందుల కొరత, ఆసుపత్రుల్లో బెడ్స్ దొరక బాధితుల అవేదన అంతా ఇంతా కాదు. అయితే దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నలాక్‌డౌన్ ఆంక్షలతో గత కొద్ది వారాలుగా రోజువారీ కేసులు తగ్గుముఖం పడు తున్నాయి. ఒక దశలో రోజుకు రికార్డు స్థాయిలో 4 లక్షలకు పైగా పాజిటివ్ కేసులు నమోదైన సంగతి తెలిసిందే.

## స్పుత్నిక్ వీ: సీరంకు డీసీజీఐ గ్రీన్ సిగ్నల్

- దేశ ప్రజలందరికీ టీకా: శరవేంగా కేంద్రం అడుగులు
- రష్యా టీకా తయారీకీ సీరంకు అనుమతులు
- 91.6 శాతం సామర్థ్యంతో స్పుత్నిక్ వీ

న్యూఢిల్లీ: కరోనా సెకండ్‌వేవ్‌తో అల్లాడిపోతున్న ప్రజలకు కేంద్రం మరో ఊరటనిచ్చింది. రష్యా వ్యాక్సిన్ స్పుత్నిక్ వీ వ్యాక్సిన్ తయారీకి అతిపెద్ద టీకా తయారీదారు సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ)కు భారత ఔషధ నియంత్రణ సంస్థ (డీసీజీఐ) అనుమతినిచ్చింది. మహారాష్ట్ర పుణేలోని హడాస్పార్ తయారీ కేంద్రంలో ఈ టీకాను పరీక్షించి, విశ్లేషించి, తయారు చేస్తుందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఇందుకు సీరంకు ప్రాథమిక అనుమతినిచ్చామనీ, తయారీకి కొన్ని నెలలు పడుతుందని వెల్లడించింది. అయితే ఈ టీకాలను విక్రయించుకునేందుకు సీరం అనుమతి లేదని వెల్లడించాయి.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత -ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ ప్రొ. వీఎస్ రావు



ఎస్ఆర్ఎం ఆవరణలో మొక్కలు నాటుతున్న వీసీ వీఎస్ రావు

**రాజధాని వార్తలు, అమరావతి**(జూన్ 05): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య వజ్జా సాంబశివరావు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం యూనివర్సిటీ ఆవరణలో ఆయన వివిధ రకాల నీడనిచ్చే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీసీ సాంబశివరావు మాట్లాడుతూ, నానాటికీ పచ్చదనం అంతరించిపోతున్న నేపథ్యంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతిని మానవ మనుగడ కష్టసాధ్యమవుతుందన్నారు. పర్యావరణం దెబ్బతింటున్న కారణంగా గాలిలో ఆక్సిజన్ శాతం తక్కువవుతుందనీ, సకాలంలో వర్షాలు పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో, విద్యా సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విరివిగా మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ శివకుమార్, డైరెక్టర్ వేంకటాచలం, మీడియా పీఆర్వో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

SRMAP.EDU.IN

# కోవిన్ పరిస్థితులను సమర్థవంతంగా అధిగమించాలి

- కోవిన్ పరిస్థితులను సమర్థవంతంగా అధిగమించాలి
- ఏఐసీటీఈ చైర్మెన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్దీ పిలుపు

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. బోధనా పద్ధతులు పూర్తిగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్యాకల్టీలకు శిక్షణ ఇచ్చేందుకు విద్యాసంస్థలు ధర్మలు తీసుకోవాలన్నారు. కోవిక్ నిబంధనలను ప్రయత్నాలు చేస్తున్నా. అయితే ఎక్కువ మంది. విద్యార్థులు నగదు కావాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. కాగా ఉన్నత విద్యా రంగాన్ని విధాలా అభివృద్ధి పరిచేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు.




వర్చువల్ విధానంలో ప్రసంగిస్తోన్న ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్

**రాజధాని వార్తలు, అమరావతి:** దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు యూనివర్సిటీల్లో సృజనాత్మక పరిశోధనలు గణనీయంగా పెరగాలని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) చైర్మన్ ప్రొఫెసర్ అల్ సహస్రబుద్దీ పిలుపునిచ్చారు. నూతన పరిశోధనలకు వర్సిటీలు శ్రీకారం చుట్టాలన్నారు.

కోవిడ్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను, కష్టనష్టాలను అధిగమించి విద్యాపరంగా ముందుకు సాగిందుకు విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు సమాయత్తం కావాలని సూచించారు. 'భారతీలో కోవిడ్ ఉన్నత విద్య అన్న అంశంపై ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ శనివారం సాయంత్రం దృశ్యమాధ్యమ పద్ధతిలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. వర్చువల్ విధానంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐ చైర్మన్ అనీల్ సహస్రబుద్ధి కోవిడ్ తదనంతరం ఉన్నత విద్యా రంగంలో అధిగమించాల్సిన అంశాలను ప్రస్తావిస్తూ పలు సూచనలు చేశాడు. కోవర్ కారణంగా దేశ వ్యాప్తంగా ఉన్నత విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. అనేన్ బోధనకు అధ్యాపకులు, అభ్యసన పద్ధతికి న్నారు. ఇందులో నీలైన పద్ధతులపై అవగాహన పెంచుకుని పాటిస్తూ అవసరమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందజేయాల్సి ఉందన్నారు. ఆకారమే హద్దుగా వర్సిటీలు విద్యాబోధన, పరిశోధనలకు పెద్దపీట వేయాలని సహస్రబుద్ధి సూచించారు. దేశ వ్యాప్తంగా ఏటా వేల కోట్లు విదేశీ బొమ్మల కొనుగోళ్లు జరుగుతున్నాయనీ, ఈ నేపథ్యంలో దేశీయంగా టాయ్ ఇండస్ట్రీలు పేరగాలనీ, ఇందుకు యూనివర్సిటీల సహకారం ఎంతో అవసరమన్నారు. యూనివర్సిటీలో పనిచేసే అన్యోంకులకు ఆయా విభాగాల అధిపతులు స్వయం ప్రతిపత్తిని కల్పించాలనీ, బోధన, పరిశోధనల వరంగా పూర్త స్వేచ్ఛను కల్పించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సతీష్ చంద్ర మాట్లాడుతూ, విద్యారంగాన్ని కోవిక్ బాగా దెబ్బతీసిందన్నారు. ఆన్లైన్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లోని 3 వేల కళాశాలల్లో చదివే 12 లక్షల ఇంజినీరింగ్ విద్యార్థులు ఏడాది కాలంగా కోనిక్ వల్ల ఇక్కట్లు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో అధ్యాపకులు క్వాలిటీ టీచింగ్ పై పట్టు పెంచుకొని, విద్యార్థులను ఆకట్టుకునే తరహా బోధన సాగించాలని సూచించారు. ప్రభుత్వ పరంగా బ్యాట్యుపీలను సమకూర్చేందుకు

ఈ సందర్భంగా ప్రొఫెసర్ అనిల్ సహస్రబిద్దే ,సతీశ్ చంద్ర లు పలువురు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఎ యూనివర్సిటీ ప్రొ వైస్ ఛాన్సలర్ ఆచార్య నారాయణరావు తన స్వాగతోపన్యాసంలో యూనివర్సిటీ స్థాపన, బోధన, పరిశోధనంతో పాటు, సాధించిన ప్రగతిని వివరించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆక్సిజన్ సెంటర్ల తయారీ జరుగుతుందన్నారు. జూన్ వేసిన తేదీ లోగా టైప్ మాన్స్ స్టేట్ చేసి ప్రభుత్వానికి అందజేస్తామని నారాయణరావు వివరించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీఎస్ రావు ముఖ్య అతీయులకు కృతజ్ఞతలు తెలియజేసి వర్చువల్ పద్ధతిలో జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ పర్చువల్ సమావేశంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక ఎన్ఐపీఈఆర్లతో పాటు డీఎసీటీ, సీఎస్ఐఆర్. ఐఐసీటీ, ఇస్రో, డీలక్టివో... డీవీఈ వంటి కేంద్ర రక్షణ, పరిశోధనా రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఎస్ఆ ప్రొఫెసర్లు కంజీర్ బాషా, వినోద్ కుమార్, శిరీషా, దునాథన్, ఎండ్లూరి మురళి తదితరులు సమావేశ నిర్వహణకు తగిన తోడ్పాటు అందించారు.




# విఐటి-ఎపి అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

- విఐటి-ఎపి విశ్వవిద్యాలయం, విఐటి-ఎపి స్కూల్ అఫ్ లా అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు
- ఎన్జిటి చైర్పర్సన్ పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణ వ్యవస్థ మరియు రాజ్యాంగ నిబంధనల పరిరక్షణకు నిలబడాలని యువతరానికి పిలుపు



**రాజధాని వార్తలు, అమరావతి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం(june-05)-2021 సందర్భంగా విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ లా అధ్వర్యంలో వేడుకలుజరిగాయి ఈ వేడుకలను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్పర్సన్ గౌరవ జస్టిస్ ఆదర్శ్ కుమార్ గోయెల్ ప్రారంభించారు. పర్యావరణ వ్యవస్థ యొక్క రక్షణ వైపు మనకు గుర్తు చేయడానికి ఈ కార్యక్రమం ప్రధానంగా నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి "పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ" మరియు "రీమాజిన్, రిక్రియేట్, రిస్టోర్" అనే ప్రతిజ్ఞ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటోంది.

పర్యావరణ వ్యవస్థ యొక్క రక్షణ మరియు పునరుద్ధరణ గురించి ప్రజలకు గుర్తుచేసేందుకు ఈ ముఖ్య ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు VIT-AP స్కూల్ ఆఫ్ లా, VIT-AP విశ్వవిద్యాలయంను జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్పర్సన్ గౌరవనీయ న్యాయమూర్తి ఆదర్శ్ కుమార్ గోయెల్ అభినందించారు. రాజ్యాంగ విలువలతో పాటు పర్యావరణ వ్యవస్థ, భూమి వ్యవస్థ , మానవ జీవితం యొక్క రక్షణ కోసం నిలబడాలని ఆయన యువ తరాలను పిలుపునిచ్చారు.

భారత సుప్రీంకోర్టు గౌరవనీయ న్యాయమూర్తుల ప్రభావవంతమైన సహకారాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు, ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జస్టిస్ ఓ.చినప్ప రెడ్డి, జస్టిస్ జగన్నాథ రావు జస్టిస్ జీవన్ రెడ్డి ల కృషిని గురించి వివరించారు.

విఐటి-ఎపి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. వి. కోటా రెడ్డి తన అధ్యక్ష ప్రసంగంలో పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. విశ్వవిద్యాలయం యొక్క సహకారం , పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. సహజ పర్యావరణాన్ని పరిరక్షించడానికి , భవిష్యత్ తరాల ప్రయోజనం కోసం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన శాస్త్రీయ సమాజానికి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలోపాల్గొన్న ముఖ్యఅతిథి , ఇతర అతిధులను విఐటి-ఎపి స్కూల్ అఫ్ లా డీన్ డా. బెనర్జీ చక్కా స్వాగతించారు . విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. సిఎల్వి శివకుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 783 విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఇతర ఆసక్తిగల వ్యక్తులు పాల్గొన్నారు.

vitap.ac.in

# విఐటి-ఎపి విశ్వవిద్యాలయం - IDS Inc.USA మధ్య అవగాహనా ఒప్పందం

- స్కూల్ ఆఫ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ (స్కోప్) విఐటి-ఎపి విశ్వవిద్యాలయం - ఐడిఎస్.ఇంక్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) సంతకంకార్యక్రమం 2021 జూన్ 2 న వర్చ్యువల్విధానంలో జరిగింది




**రాజధాని వార్తలు, అమరావతి:** : ఐడిఎస్.ఇంక్ యుయస్ఎ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత విఐటి-ఎపి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్డా. ఎస్వి కోటారెడ్డి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం బ్లాక్చైన్టెక్నాలజీ లోవిద్యార్థులకు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవటానికి మరియు వృత్తి రిత్యా అభివృద్ధి చెందేందుకు వీలుకల్పింస్తుందని తెలియచేసారు. విద్యార్థులు, మరియు అధ్యాపకులు బ్లాక్చైన్టెక్నాలజీని ఉపయోగించి పరిశోధనరంగంలో అనేక అధునాతన అనువర్తనాలను ఆవిష్కరించటానికి కూడా అవకాశాన్నికల్పిస్తుంది. ఇంకా, ఐడిఎస్ ఆర్థిక సహాయంతో విఐటి-ఎపి విశ్వవిద్యాలయంలోని ఎంపిక చేసిన విద్యార్థులకు ఇంటర్న్షిప్పు , ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది.

ఐడిఎస్.ఇంక్ యుయస్ఎ సిఈఓ సుదర్శన్రెడ్డి మినుముల మాట్లాడుతూ విఐటి ఎపి విశ్వవిద్యాలయంతో ఈ సహకారం అధ్యాపకులకు మరియు విద్యార్థులకు భవిష్యత్తరంసాంకేతిక పరిజ్ఞానాలకు తగ్గట్టుపని చేయడానికి సహాయపడుతుందని తెలియ చేసారు. బ్లాక్చెయిన్టెక్నాలజీలో వృత్తిపరంగా ఎదగటానికి విద్యార్థులను ప్రోత్సహిస్తుందని, ఐడిఎస్, హైపర్లెడ్జర్ట్రైనింగ్పార్ట్నర్గా అకాడెమియా నుండి పరిశ్రమకు నాణ్యమైన టాలెంట్పైప్లైన్ ను సృష్టిస్తోందని, కొత్త ఆవిష్కరణలకు / ఆలోచనలకు ఆర్థికపరంగా విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి ఐడిఎస్ఆ సక్తిచూపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత డీన్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విఐటి-ఎపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సి.ఎల్.వి.శివకుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# విఐటి-ఎపి విశ్వవిద్యాలయంలో ఘనంగా విశ్వవిద్యాలయ దినోత్సవ వేడుకలు




- **విఐటి-ఎపి విశ్వవిద్యాలయంలో ఘనంగా విశ్వవిద్యాలయ దినోత్సవ వేడుకలు**

**రాజధాని వార్తలు, అమరావతి:** : విఐటి-ఎపి విశ్వవిద్యాలయంలో ఘనంగా విశ్వవిద్యాలయ దినోత్సవ వేడుకలనుది. 6 జూన్ 2021 (ఆదివారం) నాడువర్చ్యువల్ విధానంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమ ముఖ్య అతిదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ విచ్చేసారు.సభనుఉద్దేశించిఆయనమాట్లాడుతూ, విఐటి-ఎపి విశ్వవిద్యాలయం నాణ్యమైన విద్యకు, సృజనాత్మకతకు పెట్టింది పేరని అన్నారు. విద్యార్థులను భవిష్యత్తరంలో సవాళ్ళను ఎదుర్కొనే విధంగా తీర్చి దిద్దటంలో విశ్వవిద్యాలయ కృషి మరువలేనిదని తెలియచేసారు. కరోనమహమ్మారిఉన్నప్పటికీ, మొదటిగ్రాడ్యుయేటింగ్బ్యాచ్విద్యార్థులు 219 సూపర్డ్రీంమరియుడ్రీంఆఫర్లతోమొత్తం 527 ప్లేస్మెంట్ఆఫర్లనుసాధించటం ఎంతో హర్షనీయమని కొనియాడారు.

విఐటి వ్యవస్థాపకుడు ఛాన్సలర్ డాక్టర్ విశ్వనాథన్మాట్లాడుతూ, స్వల్పవ్యవధిలో విఐటి-ఎపి 28 రాష్ట్రాలు , ఆరుదేశాలనుండి 4728 మందివిద్యార్థులు, 17 రాష్ట్రాల , విదేశాల నుండి అధ్యాపకులతోప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కలిగి ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. 65 క్లబ్బులు చాప్టర్ లతో విద్యార్థులను ఆచరణాత్మకమైన జ్ఞానాన్ని పొందటానికి సమగ్రవిద్యను అందించటానికి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని అభినందించారు.

విఐటి-ఎపి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా.శేఖర్విశ్వనాథన్మాట్లాడుతూ 71 అకాడెమిక అవార్డులు, 13 స్టూడెంట్అచీవ్మెంట్అవార్డులు, 17 అధ్యాపక అవార్డులు, 6 సిబ్బంది అవార్డులుసాధించిన విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బందిని ప్రశంసించారు. ప్రస్తుతం సమాజంలో మానవ విలువలు క్షీణించాయని, విలువలతో కూడిన నడవడిక అందరికి అవసరమని అన్నారు. విఐటి-ఎపివిశ్వవిద్యాలయ విద్యార్థులకు విలువలతో కూడిన సృజనాత్మక, పరిశోధనాత్మక విద్యను అందిస్తున్నామని తెలియచేసారు

విఐటి-ఎపివిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్డైరెక్టర్ డాక్టర్ సంధ్యపెంటారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు , సిబ్బంది,అధ్యాపకులు పని , జీవితంలోఆనందాన్నిఆస్వాదించటానికి అత్మసుద్ధితో పనిచేయాలనిపిలుపునిచ్చారు. ఇది మీరు చేసే పనులలో రాణించటానికి దోహదపడుతుందని తెలియచేసారు.

విఐటి-ఎపివిశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్. ఎస్.వి. కోటారెడ్డిమాట్లాడుతూ, గతనాలు గుసంవత్సరాలలో విశ్వవిద్యాలయం విదేశీ విశ్వవిద్యాలయాలతో 20 ఎంఓయు లను చేసుకున్నదని తెలియచేసారు. ఈ భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులను భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి సవాళ్ళను ఎదుర్కొనేల, పరిశోధనలు, ఉద్యోగ నియామకాలు పొందే విధంగా తయారు చేయ్యవచ్చునని తెలిపారు.

ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఎసిఎల్విశివకుమార్, అసిస్టెంట్డైరెక్టరు-స్టూడెంట్వెల్ఫేర్ డా.అనుపమ నంబూరు, అధ్యాపకులు,విద్యార్థులు, సిబ్బంది హాజరయ్యారు.

# ఓటీటీలోకి కీర్తి సురేశ్ మరో సినిమా!



రాజధాని వార్తలు, డెస్క్: మహానటి ఫేమ్ కీర్తి సురేశ్ నటించిన మరో సినిమా ఓటీటీలో విడుదలవుతుందా అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. కీర్తి సురేశ్ ముఖ్య పాత్రలో నటించిన గుడ్ లక్ సఖి అనే సినిమా త్వరలోనే ఓటీటీలో విడుదలకానుందట. కరోనా సెకండ్ వేవ్ కారణంగా ఇప్పట్లో సినిమా థియేటర్లు తెరిచే అవకాశాలు లేకపోవడంతో 'గుడ్ లక్ సఖి'ని ఓటీటీలో విడుదల చేయాలని భావిస్తున్నారట చిత్ర నిర్మాతలు.

ఇప్పటికే ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5తో చర్చలు కూడా జరిపారట. త్వరలోనే జీ 5 లో 'గుడ్ లక్ సఖి'స్ట్రీమింగ్ కానుందని వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, గతంలో కీర్తి నటించిన పెంగ్విన్, మిస్ ఇండియా సినిమాలు కూడా నేరుగా ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com